

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తా

- సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్రరెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

పెన్షనర్ల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఎపి పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్రరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక షాదీ మహల్‌లో ఎపిఎస్‌జిఆర్‌ఇ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు సంఘం కలికిరి కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు సి.సురేంద్రరెడ్డి రాష్ట్ర కార్య వర్గ సభ్యునిగా ఎన్నికైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ ఎన్నికలో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎస్‌ఎన్‌ఎల్ శాస్త్రి జనరల్ సెక్రటరీగా ఎన్నికైన లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆనంద్ ఐ క్లినిక్ ఆస్పత్రిలో డాక్టర్ ఆనంద రెడ్డి, డాక్టర్ బి.హేమంత రెడ్డి, డాక్టర్ బి.రమణరెడ్డి, ఆధ్వర్యంలో యాభై మందికి కంటి పరీక్ష చేశారు. శస్త్ర చికిత్స అవసరమైన 16 మందిని గుర్తించి వారిని తిరుపతి సురేంద్ర ఆస్పత్రిలో తరలించి శస్త్ర చికిత్స చేయిస్తామని చెప్పారు.

ఓటర్ల పాత్ర ఆదర్శనీయం : డిఆర్‌ఒ

ప్రజాశక్తి - రాయచోటి

భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణలో 80 ఏళ్లు నిండిన ఓటర్ల పాత్ర ఆదర్శప్రాయమని డిఆర్‌ఒ సత్యనారాయణ తెలిపారు. అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో 80 సంవత్సరాలు నిండిన వృద్ధ ఓటర్లకు స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అక్టోబర్ 1న అంతరా జతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో 80 ఏళ్ల పైబడిన ఓటర్లకు సన్మానం నిర్వహించామని తెలిపారు. వీరందరూ భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ఎంతో కృషి చేశారని, వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. వీరి అడుగుజాడల్లోనే మనమంతా నడిచి, ఓటు వేసి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటిలోని బేతల్ కాలనీలో నివసిస్తున్న 80 ఏళ్ల హరినాధ గుప్తా, మాసాపేటలో నివసిస్తున్న 82 ఏళ్ల కమల్ సాహెబ్, 84 ఏళ్ల ఖాదర్, ఎస్ఎన్ కాలనీకి చెందిన 80 ఏళ్ల సుబ్బారెడ్డిని డిఆర్‌ఒ సన్మానించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ సత్య నారాయణ చేతుల మీదుగా సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ లోని ఎలక్షన్ సెల్ సిబ్బంది, సన్మానించబడిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రాయచోటి : వృద్ధులను సన్మానిస్తున్న డిఆర్‌ఒ సత్యనారాయణ

పీలేరు: సమాజంలోని పెద్దలను గౌరవించడం మన సంస్కృతి, సంప్రదాయమని పీలేరు హెచ్ ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 80 వసంతాలు నిండిన సీనియర్ ఓటర్లను సత్కరించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ ఓటర్లు తమ అనుభవంలో ఎన్నో ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉంటారని అన్నారు. వారి అపార అనుభవాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకుని మన ప్రాథమిక హక్కుల్లో ఒకటైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వృద్ధుల పట్ల చిన్న చూపు చూడడం తగదని, వారిని అన్ని విధాల ఆదరిస్తూ వారి శేష జీవితాన్ని ఆనందంగా గడపడానికి మనమందరం సహకరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ తహశీల్దార్ సుబ్రమణ్యం, ఎఎస్‌ఒ రామ్మోహన్, విఆర్‌ఒలు సురేష్ రెడ్డి, ఎర్రయ్య, రవికుమార్‌తో పాటు షి సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి, డాక్టర్ రాయల సుధాకర్ రాయలు దంపతులు, పాల్గొన్నారు.



పీలేరు : 80 ఏళ్లు నిండిన ఓటర్లను సన్మానిస్తున్న తహశీల్దార్

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

జిల్లా రవాణా అధికారి పి.దినేష్‌చంద్ర

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారించడమే తమ లక్ష్యమని జిల్లా రవాణా అధికారి పి.దినేష్ చంద్ర పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో రోడ్డు భద్రత నిబంధనలు పాటించి వాహనదారులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.



ముఖా ముఖి..

అన్నమయ్య జిల్లాల్లో రవాణా కార్యాలయాల వివరాలు తెలపండి?

జిల్లా వ్యాప్తంగా రాయచోటి, మదనపల్లిలో ఆర్‌టిఒ కార్యాలయాలు, రాజంపేట, పీలేరు ప్రాంతాల్లో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలున్నాయి.

పాఠశాలల బస్సులకు ఎటువంటి నిబంధన ఉండాలి?

పాఠశాల బస్సు డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. 750కిలీలకుపైగా బరువు ఉంటే హెవీ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఐదు సంవత్సరాలు సీనియారిటీ ఉండాలి. 60 సంవత్సరాల దాటిన వ్యక్తి డ్రైవింగ్ చేయకూడదు. బస్సులకు పసుపు కలర్ రంగు ఉండాలి. చిల్డ్రన్స్ బొమ్మలు కూడా ఉండాలి. డోర్ పక్కన పాఠశాల అడ్రస్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి. అలాగే బస్సులో ఎమర్జెన్సీ దారి ఏర్పాటు చేసుకోవాలి. డ్రైవర్ వెనుక భాగంలో రూట్ మ్యాప్ ఉండాలి. 15 సంవత్సరాలు పూర్తయిన వాహనానికి తిప్పకూడదు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి డ్రైవర్ మెడికల్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలి. బస్సు పూర్తి కండిషన్‌లో ఉండాలి.

డ్రైవింగ్ లైసెన్స్ ఏ పద్ధతి లో మంజూరు చేస్తున్నారు ?

మాన్యువల్ టెస్టింగ్ స్థానంలో కొత్తగా సాంకేతిక విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాయి. డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ విధానంలో కొత్త మార్పులను తీసుకొస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మోటర్ వెహికల్ చట్టానికి అనుకులంగా లైసెన్సులు జారీ చేస్తున్నాం. ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఎపి ఆర్‌టిఎ డాట్ సిటిజన్‌లో చలానా కట్టుకోవాలి. లేకపోతే మీ సేవలో చలానా కట్టుకొని కట్టుకోవాలి. 18 సంవత్సరాల పూర్తయిన వారు మాత్రమే అర్హులు. రవాణా అధికారుల పర్యవేక్షణలో డ్రైవింగ్ విధానాన్ని వాహనదారుడు వాహనాన్ని నడిపితే ఆర్‌టిఒ సంతృప్తి చెందుతూ అతనికి లైసెన్స్ మంజూరు చేస్తారు. లైసెన్సులను కూడా ఇంటికి పంపిస్తున్నాం.

ఫెయిల్ అయినా అభ్యర్థి ఎన్ని రోజులలో తిరిగి డ్రైవింగ్ టెస్ట్‌కు హాజరు కావాలి ?

వాహనదారుడు ఫెయిల్ అయిన అభ్యర్థి ఒక నెల తర్వాత దరఖాస్తు చేసుకోవాలి. ఈ నెల లోపల వాహనదారుడు డ్రైవింగ్ శిక్షణ తీసుకుని హాజరుకావాలి.

రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

నెలకొకసారి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎసిపి ఇతర శాఖలతో ప్రమాదాలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. పదేపదే ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రదేశంలో సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఆగస్టు నెలలో 'రక్తం చిందించిన రోజు' అనే నినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నాం.

డ్రైవర్లకు ఎలాంటి సలహాలు ఇవ్వాలనుకుంటున్నారు ?

వాహనం నడుపుతున్న ప్రతి డ్రైవరూ ట్రాఫిక్ నియను నిబంధన పాటించాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. మద్యం సేవించి వాహనదారుడు వాహనాన్ని నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని జేసులు నమోదు చేస్తున్నాం. ద్విచక్ర వాహనం వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. అలాగే వాహనదారులు సీటు బెల్టు ధరించి ధరించాలి. ఎనిమిది గంటల ప్రయాణం దాటితే 2వ డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి వేళల్లో ప్రయాణాలు నివారించాలి. అత్యంత పరిస్థితి లో మాత్రమే ప్రయాణించాలి. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అందరూ సహకరించాలి.



అనిబిసెంట్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న కళాశాల సిబ్బంది

అనిబిసెంట్ సేవలు అమోఘం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక చరిత్రాత్మక అనిబిసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాల నిర్మాత భారత స్వతంత్ర సమరయోధురాలు డాక్టర్ అనిబిసెంట్ 176వ జయంతి వేడుకలు నిర్వహించారు. సిబ్బంది కళాశాలలోని బెసెంట్ హాలులో సమావేశమై డాక్టర్ అనిబిసెంట్ విగ్రహానికి పూలమాలవేసి వారి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ తిరుపతి కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మూడే దామ్లా నాయక్ కూడా పాల్గొని అనిబిసెంట్ సేవలను కళాశాల సిబ్బందితో పంచుకున్నారు. కళాశాలకు పూర్వ వైభవం రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట శివారెడ్డి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న తెలుగు పండితులు

తెలుగు పండితులకు సన్మానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తెలుగు కళావేదిక సాహిత్య సాంస్కృతిక సంస్థ సంయుక్త నిర్వహణలో సంస్కృత విద్యాపీఠంలో నిర్వహించిన బహుభాషా కవి సమ్మేళనంలో ఉమ్మడి కడప జిల్లాకు చెందిన పలువురు తెలుగు పండితులు ఘన సన్మానాలను అందుకున్నారు. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు, నాగార్జునలు భారతీయ సనాతనం అనే అంశంపై పద్య, వచన కవితలు వినిపించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ఆచార్య పి.టి.జి.వి. రంగాచార్యులు, సంస్కృత విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జి.ఎస్. ఆర్. కృష్ణమూర్తి, రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, తెలుగు కళావేదిక అధ్యక్షురాలు కోడూరు సుమన శ్రీ, గాలి గుణశేఖర్, లీనా చంద్రలచే శాలువా జ్ఞాపికలతో పాటు 'సనాతన ధర్మ ప్రవర్ధక' అనే బిరుదులను వారు అందుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ నాయనపల్లి జయన్న, విశ్రాంత భారత పురావస్తు శాఖ కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు నిరాహారదీక్ష : టిడిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భారత స్వాతంత్ర్య పోరాటంలో నిరాహార దీక్షతో బ్రిటిష్ వారి కళ్ళు తెరిపించిన మహాత్మా గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వన నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కాంక్షుడు నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నారా భువనేశ్వరమ్మ ఇచ్చిన పిలుపుకు ప్రతిఒక్కరూ స్పందించి ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరాహారదీక్ష చేపట్టాలని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి, రాజ్యాంగ విరుద్ధ పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ విధానాలను నిరసిసూ నారా భువనేశ్వరమ్మ వరకు ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టనున్నారని వెల్లడించారు. ఈ దీక్షకు సంఘీభావంగా అన్ని నియోజకవర్గాలలో దీక్షలు చేయాలని కోరారు. మహాత్మా గాంధీకి నివాళులర్పించి దీక్షలు చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.జె. వెంకటేష్

20 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లెలో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 20 మందికి కంటి ఆపరేషన్లు చేశారు. నియోజవర్గంతో పాటు జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, యర్రావారిపాలెం, కేవీ పల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ, కదిరి, ఎన్.పి.కుంట, చక్రాయపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 20 మందికి ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారి వెంట ఉండే వారికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, భార్గవి,ఆ ప్తాలిక్ అసిస్టెంట్ మూలీ రాజగోపాల్ రెడ్డి ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు సురేష్‌బాబు

ప్రాథమిక విద్యకు పాతరేస్తే ఉద్యమిస్తాం

- యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రాథమిక విద్యకు పాతరేస్తే ఉద్యమిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా హెచ్చరించారు. ఆదివారం యుటిఎఫ్ స్వర్ణోత్సవాల ప్రారంభ వేడుకలలో భాగంగా విజయవాడలోని ఆయానా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశం అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమాశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 49 వసంతాలు పూర్తయిందని 50వ సంవత్సరంలోకి అడుగుడిన సందర్భంగా గతంలో పనిచేసిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుల పోరాట ఫలితాలను, త్యాగాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్తులో 50 సంవత్సరాలకు సరిపడా ఉద్యమ స్ఫూర్తిని అందరిలో రగిలించడానికి ఈ సమావేశాలు తోడ్పడాయని తెలిపారు. విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో అలుపెరుగని రాజీలేని పోరాటాల ద్వారా ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల తీసుకుబోయే వ్యతిరేక విధానాలను ఎదుర్కోవడంలో ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక పాఠశాలల విలీనం వల్ల ప్రభుత్వ ప్రాథమిక విద్య పూర్తిగా దెబ్బతిని పాఠశాలలు మూతపడే స్థితికి వస్తున్నాయని తెలిపారు. దీనిని ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఒక ప్రణాళిక బద్ధమైన ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తానని పాదయాత్రలో అనేకమార్లు తెలిపి ఇప్పుడు మాట తప్పి మరొక కొత్త దుర్మార్గపూరితమైన జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసగించడమేనని పేర్కొన్నారు. సిపిఎస్, జిపిఎస్ పెన్షన్ విధానం కాకుండా పాత పెన్షన్ విధానం అమలు పరిచేంతవరకు పోరాడుతూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాధన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్, చంద్ర ఓబుల్ రెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్, నాయకులు దేవదత్తం, బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా

'బాబుతో నేను' పోస్టర్ల ఆవిష్కరణలో విభేదాలు

- **గంటా నరహరి పంపిన పోస్టర్లను తిరస్కరించిన మాజీ ఎమ్మెల్సీ 'బత్యాల'**
- **అయోమయంలో రాజంపేట టిడిపి కేడర్**
- **పరిస్థితులు చక్కదిద్దకుంటే గడ్డు కాలమే**

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ స్కాం కేసులో అరెస్టు కావడంతో పసుపు శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఇటువంటి తరుణంలో అధికార పార్టీ వైఖరిని నిరసిస్తూ 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలోనూ 19 రోజులుగా టిడిపి శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పిలుపు మేరకు బాబుతో నేను అనే కార్యక్రమం ద్వారా చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించిన వైఖరిని ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరి ఆధ్వర్యంలో బాబుతో నేను పోస్టర్లను నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఆదివారం రాజంపేటలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల రాయుడు చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేయాలని గంటా నరహరి అనుచరులు ఆయన వద్దకు వెళ్లారు. పోస్టర్ల ఆవిష్కరణ విషయం ఆయన దృష్టికి తీసుకుపోగానే 'నేను చెయ్యను' అన్నట్లుగా చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురైనట్లు సమాచారం. ఒక్క సారిగా వర్గ బేధాలు తారాస్థాయికి చేరుకున్నాయని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పార్టీ సంక్షోభంలో ఉన్నప్పుడు ఏకతాటిపై నడవాల్సిన నాయకులు వర్గ బేధాలు పెట్టుకోవడం వల్ల పార్టీకి తీరని నష్టం కలిగే ప్రమాదముందని పలువరు కార్యకర్తలు వాపోతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్ర కమిటీ నాయకులు రాజంపేట నియోజకవర్గ టిడిపిలో పరిస్థితులు చక్కదిద్దకపోతే రానున్న ఎన్నికల్లో పరాభవం తప్పదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.





మాట్లాడుతున్న కరస్పాండెంట్ గురుప్రసాద్

కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని శ్రీ జ్ఞానాంభికా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ జ్ఞానంబికా డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ వారు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్‌పై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్ ద్వారా వివిధ సంస్థలలో హెచ్‌ఆర్‌గా ఎలా రాణించాలో, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాలు వివరిస్తారన్నారు. ఈ వర్క్ షాప్‌ను శ్రీ వెంకటేశ్వర యూని వర్సిటీ ఇంటర్న్‌షిప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీపతి సందర్శించి విద్యార్థినులకు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వర్క్ షాప్‌ను సద్విని యోగం చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ రాఘవేంద్ర కుమార్, ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ మౌలాలి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బిఎస్‌పి నాయకులు

ఏనుగు గుర్తు కరపత్రాలు ఆవిష్కరణ


ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల రాజ్ భవన్ ఫంక్షన్ హాల్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ విచ్చేశారు. ఇందులో భాగంగా ఏనుగు గుర్తు కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మూల వాసులైన, సకల సంపదలకు సృష్టికర్తలైన బహుజనులు నేటికీ అగ్రకులాల భూస్వాముల రాజ్యంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. స్వతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ సరైన కూటికి, గుడ్డకు, విద్యకు, వైద్యానికి బహుజనులు నోచుకోవడం లేదని వాపోయారు. ఓటు చైతన్యం లేకపోవడం వల్లనే ఈ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగు గుర్తుకు ఓటేస్తే బహుజనులను కాంట్రాక్టర్లుగా వ్యాపారస్తులుగా తయారుచేసి పరిశ్రమలు స్థాపించి బహుజనుల బిడ్డలకు విద్యా ఉపాధి కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు సహదేవ రమణ బాలాజీ గంగాధర్ మహేష్, శివ, ఆన్సర్, లక్ష్మీపతి, ప్రశాంత్, అనిల్, సంధ్య, అనురాధ, భారతి బిల్లా, చంద్ర, కన్నా, ఆనంద్, ప్రసాద్ పాల్గొన్నారు.

మెకానిక్‌ల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టు వీలర్ మెకానిక్‌ల సంక్షేమమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దాయినేని ధర్మ తెలియజేశారు. ఆదివారం బిఎస్ థియేటర్ సమీపంలో టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ అధ్యక్షులు దాయినేని ధర్మ, వ్యవస్థాపక అధ్య క్షులు ఆసిఫ్ అలీ ఖాన్, తిరుపతి అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి పాల్గొని మాట్లాడారు. టూ వీలర్ మెకానిక్‌లు ఐకమత్యంతో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి బాటలో నడవాలని సూచించారు. నూతన కార్యాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అసోసియేషన్ నాయకులను రాజంపేట యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చిత్తూరు, కడప, పుంగనూరు, నెల్లూరు, మైదుకూరు, రాయచోటి, రాజంపేట అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు


సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానిస్తున్న వీఆర్ఓలు

సీనియర్ సిటిజన్ ఓటర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విఆర్ఓలు మాట్లాడుతూ సమాజంలో వయోవృద్ధులకు తగిన గుర్తింపునిచ్చి వారిని గౌరవించుకోవాలన్నారు. ప్రతి కుటుంబంలోని పెద్దలను ఆప్యాయంగా పలకరించి,వారిని అన్యోన్యంగా చూసుకోవాలన్నారు. వయోవృద్ధుల అమూల్యమైన సూచనలు, సలహాలతో ముందుకు సాగడం మంచిదన్నారు. కార్యక్రమంలో విఆర్ఓలు వెంకటేష్, నరేంద్ర, ఖాదర్‌బాషా, అశోక్‌నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ ముజు పాల్గొన్నారు.

జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలుగా అనిత

ప్రజాశక్తి-బి.కొత్తకోట


డాక్టర్ అనిత చక్రవర్తి

అన్నమయ్యజిల్లా వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ అనిత చక్రవర్తిని నియమిస్తూ శనివారం పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డిల సూచనలతో అందరితో కలిసి సమన్వయంతో చేస్తామని స్పష్టం చేశారు. తమను ఈ పదవులకు ఎంపిక చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

మండల కన్వీనర్‌గా మాధవరెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు


మాధవరెడ్డి

మండల వైసిపి పార్టీ కన్వీనర్‌గా కోటిరెడ్డి మాధవరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మరోమారు మండల పార్టీ కన్వీనర్‌గా నియమించడం సంతోషకరంగా ఉందన్నారు. తన అప్పగించిన బాధ్యతలను మరోమారు సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో మళ్లీ వైసిపి గెలుపుకు తన శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు.


మల్లికార్జున స్వామి ఆలయంలో మాజీ ఎంపిపి, కుటుంబసభ్యులు

మల్లయ్యకొండను సందర్శించిన మాజీ ఎంపిపి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లి సమీపంలోని మల్లయ్య కొండపై ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని స్థానిక టిఎన్ కుటుంబీకులు ఆదివారం సందర్శించారు. మాజీ మండల అధ్యక్షురాలు టిఎన్ ప్రమీలమ్మ కుటుంబ సభ్యులు మల్లయ్య కొండను సందర్శించారు. పూజారులు ఈశ్వరప్ప మల్లికార్జునలో వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం గౌరమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి శేఖర్ అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో అభిషేకాలు నిర్వహించి అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, కృషి ఫలితంగానే కొండకు రోడ్డు సౌకర్యం, ఆలయపు నర్నిర్మాణం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

స్వామినాథన్ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రజాశక్తి - చాపాడు

విద్యార్థులకు ఎంఎస్ స్వామినాథన్ జీవిత చరిత్ర పాఠ్యాం శంగా చేర్చాలని ప్రముఖ కవి, రచయిత లెక్కల వెంకటరెడ్డి సూచించారు. మైదుకూరు పట్టణంలోని లాస్య కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ఆవరణలో ఆదివారం ప్రపంచ భారత శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సంతాప కార్యక్రమాన్ని ప్రజాపక్షం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు రైతు సంఘం నాయకుడు గోసెట్టి వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా లెక్కల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ రైతు కమిటీ సిఫారసును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశిష్ట అతిథి యువరచయిత, హిస్టోరియన్ బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ భావి శాస్త్రవేత్తలకు ఎమ్మెస్ స్వామినాథన్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. రైతు సంఘం నాయకులు లెక్కల శ్రీనివాసులురెడ్డి, వీర నారాయణరెడ్డి, లేవాకు రామసుబ్బారెడ్డి, చంద్ర, పి.శ్రీరాములు, భాస్కర్, వెంకట శివరాం, బాల సుబ్బయ్య, షావల్లి, బివి శ్రీనివాసులు, చేతన్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** ఆకలిపై యుద్ధం ప్రకటించి, ఎవ్వరూ కూడా ఆకలితో చనిపోకూడదని జీవితాంతం పరితపించిన మహానుభావుడు శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ అని పలువురు కొనియాడారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయసేవా కేంద్రంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, వైద్యులు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, కవి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ చిత్రకారుడు తుపాలకు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు సూరారెడ్డి, మాధవరెడ్డి, సాయికుమార్, బాషా, హరి పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మైదుకూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకపఠన కార్యక్రమం నిర్వహించారు. మైదుకూరు శాఖా గ్రంధాలయాధికారి సందీప్, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఎల్.సూర్యనారాయణరెడ్డి సమక్షంలో విద్యార్థులు కథలు, విజ్ఞాన పుస్తకాలను చదివారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. తద్వారా అన్ని విషయాల్లో పట్టు సాధించవచ్చన్నారు. ప్రతివారం ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి సందీప్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఆవరణలో పరిసరాల శుభ్రత

ముద్దనూరు : అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అశోక్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏక్ తారీక్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అటవీశాఖ కార్యాలయ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఒ చంద్రశేఖర్ రావు, ఎఫ్‌బిఒలు జేడీ రత్నరాజు, సుబ్బారాయుడు, పద్మనాభయ్య, రజని, సిబ్బంది బాషా పాల్గొన్నారు.

రైతులపై 'దొంగ' దెబ్బ

విద్యుత్ వైర్ల చోరీ పాల్పడుతున్న దుండగులు
లబోదిబో మంటున్న రైతులు

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి


చెల్లాచెదురుగా ఉన్న విద్యుత్‌వైర్లు

మండలంలో ఇటీవల రైతులను కొందరు దొంగ దెబ్బతీస్తున్నారు. ముక్కావారిపల్లి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లో పంట పొలాలకు ఉపయోగించే విద్యుత్ మోటార్ వైర్లను కత్తిరించి దొంగతనం చేస్తూ రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా పంట నష్టపోయి ఇబ్బందుల పడుతున్న తరుణంలో తోడు ఇప్పుడు ఈ దొంగలు మోటార్ వైర్లు దొంగిలిస్తూ రైతులను మరింత కుదేలు చేస్తున్నారు. వైర్లను కట్ చేయడం, వాటిని కాల్చి అందులో ఉన్న కాపర్‌ను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. రాత్రి వేళల్లో పొలాల వద్ద ఎవరు ఉండరని గ్రహించిన దొంగలు ఈ విధమైన దొంగతనాలకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయట వ్యక్తులో తెలిసినవారో తెలియడంగాని వీరు చేసే దొంగతనాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. సరైన సమయంలో పంటలకు నీరందించలేక నష్టాలను చవిచూస్తున్నామని అన్నారు. పొలాలవద్ద మోటర్లే లక్ష్యంగా దుండగులు చోరీకి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఎంతో వ్యయ ప్రయాసాలతో విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసుకుంటే దొంగలు ఎక్కువైపోతున్నారు. విద్యుత్ మోటార్ వైర్లను దొంగిలించే ముఠాను గుర్తించి అరెస్ట్ చేసి రైతులను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

మానవత్వం చాటుకున్న సర్పంచ్

ఒంటరి మహిళకు స్వయంగా అంత్యక్రియలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి


శంకరమ్మ(ఫైల్ ఫోటో)

ఒంటరి మహిళ మృతి చెందడంతో సర్పంచ్ దగ్గరుండి స్వయంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్న సంఘటన నిమ్మనపల్లి మండలం, వెంగంవారిపల్లి పంచాయతీలో ఆదివారం జరిగింది. వివరాల్లో వెళితే...వెంగంవారిపల్లి పంచాయతీలోని ఎర్రివారిపల్లిలో పి.రెడ్డప్ప భార్య పి.శంకరమ్మ(45) నివాసముంటున్నారు. ఆదివారం ఉదయం పి.శంకరమ్మ ఆయాసంతో బాధపడుతూ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి చికిత్స పొందుతూ మృతి చెందినది అన్నారు. మృతురాలి భర్త రెడ్డప్ప కూడా పది సంవత్సరాల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందగా, వీరికి సంతానం లేకపోవడంతో ఆమె ఒంటరిగా జీవిస్తుందని అన్నారు. ఒంటరిగా ఉన్న శంకరమ్మ కు ఆమె సోదరుని కుమారుడు గంగాధర యోగ క్షేమాలు చూస్తూ వస్తున్నారని తెలిపారు. ఆమెకు వితంతు మహిళ పింఛను అందుతుండగా, ఆదివారం ఉదయం పింఛను తీసుకున్నారు. అనంతరం ఊపిరి తీసుకోవడానికి ఆయాసంతో ఇబ్బంది పడుతుండగా, స్థానికులు 108 వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యులు చికిత్సలు అందిస్తుండగా మృతి చెందినది అన్నారు. మృతురాలి సోదరి కుమారుడు గంగాధరకు పిన్ని అంత్యక్రియలు నిర్వహించడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో, స్వయంగా వెంగంవారిపల్లి సర్పంచ్ జి.శ్రీవాణి, ఆమె భర్త వైఎస్ఆర్‌సిపి నాయకులు నవీన్ మృతురాలి సోదరి కుమారుడు గంగాధర సమక్షంలో దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఒంటరి మహిళకు సర్పంచ్ జి.శ్రీవాణి, ఆమె భర్త నాయకులు నవీన్ దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకోవడంపై గ్రామంలో పలువురు వారిని అభినందించారు.

దుష్టపాలనకు మోత మోగించడం ఖాయం :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రం ప్రభుత్వ దుష్ట పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు మోత మోగించడం ఖాయమని టిడిపి సీనియర్ నేత జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలను నాశనం చేసి అరాచకపాలనతో ప్రజలు విసిగిపోయేలా చేశారన్నారు. టిడిపి మేరకు శనివారం రాత్రి జరిగిన మోతగి మోగిద్దాం కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా స్పందన చూస్తే జగన్ పాలన పట్ల ఎంత వ్యతిరేకంగా ఉన్నారో స్పష్టంగా తెలుస్తోందన్నారు. మరల ముఖ్యమంత్రిగా చంద్రబాబును కోరుకుంటున్నారని ఇందుకు ఆయన అరెస్టు అనంతరం తెలుగు ప్రజలు చూపిన ఆదర, అభిమానాలే కారణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మోత మోగిద్దాం కార్యక్రమంలో జగన్ రెడ్డి గూబ గుయ్యి మనేలా ప్రజలు మ్రోగించిన డప్పులే నిదర్శనం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పాలనలోనే సాధ్యమవుతుందని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతున్నారన్నారు. తెల్ల దొరల పాలనలో సత్యాగ్రహం అనే ఆయుధంతో 2న బాపూజీ చేపట్టిన దీక్షలు మరోసారి ప్రజలు గుర్తు చేసుకొని టిడిపి ఆధ్వర్యంలో జరిగే దీక్షలకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాజంపేట మండలం ఉపాధ్యక్షులు సతీష్ కుమార్‌రాజు, తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ, నాగేంద్ర, హరినాథ రెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చమర్తి జగన్మోహన్‌రాజు

నిరాహారదీక్షను విజయవంతం చేయండి :'సుగవాసి'

ప్రజాశక్తి-రాయచోటి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమకేసులు, అరెస్టులకు నిరసనగా గాలివీడు రోడ్డు లోని టిడిపి కార్యలయం వేదికగా ఒక రోజు నిరాహార దీక్షను విజయవంతం చేయాలని మాజీ టిటిడి బోర్డు మెంబర్, నియోజకవర్గ టిడిపి నాయకులు సుగువాశీ ప్రసాద్ బాబు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఈ దీక్ష చేయాలని టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి నిర్ణయించారని తెలిపారు. చంద్రబాబు, భువనేశ్వరి దీక్షలకు మద్దతుగా నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. టిడిపి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని చెప్పారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని వైసిపికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు. నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వృద్ధుల సంరక్షణ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి - వేంపల్లె

వృద్ధాప్యం సహజ పక్రియ అని, వృద్ధు లను గౌరవించడం, సంరక్షించడం సామాజిక బాధ్యతని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సం దర్భంగా స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న మదర్‌థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా తులసిరెడ్డి అనాథ వృద్ధు లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జననం, బాల్యం, కౌమరం, యవ్వనం, వార్ధక్యం, మరణం అనేది జీవిత చక్రం, జీవిత సత్యం అన్నారు. పిల్లలు తమ వృద్ధాప్యంలో వచ్చినప్పుడు బాధ్యతగా చూసుకోవాలన్నారు. ఎంతో ప్రయాసపడి పిల్లలను పెద్ద చేసి,విద్యా, బుద్ధులు నేర్పిస్తే వారిని వదలివేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, సుబ్ర మణ్యం, రామకృష్ణ, వేమయ్య, ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, బాలం సుబ్బరాయుడు, నరసింహరెడ్డి, బద్రి, వినయ్, రాఘవయ్య, ఆటో ఫైనాన్స్ మేనేజర్ చాగలేటి వెంకటేష్ బాబు పాల్గొన్నారు.


బాధితుడికి చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

శస్త్రచికిత్సకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని మంగంపేట పంచాయతీ అయ్యపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన నారదాసు నారాయణ కుమారుడు వెంకటేష్ చేతి శస్త్ర చికిత్సకు మూక్కా ఫౌండేషన్ ద్వారా మూక్కా ఫౌండేషన్ ఆర్థికసాయం చేశారు. ఫౌండేషన్ అధినేత రూపానందరెడ్డి తనయుడు సాయివికాస్‌రెడ్డి చేతుల మీదుగా నారదాసు నారాయణకు రూ.25వేల చెక్కును అందించారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ముక్క ఫౌండేషన్ కుటుంబానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని బాధితులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

తప్పులు చేయడం వల్లనే గుండె జబ్బులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మనిషి తప్పులు చేయడం వల్లనే గుండెజబ్బులొస్తాయని గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. జనవిజ్ఞానవేదిక (జెవివి) ఆధ్వర్యంలో ఆదివారం సాయత్రం స్థానిక జెవివి కార్యాలయంలో 'గుండె సమస్యలు–జాగ్రత్తలు–పరిష్కారాలు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. గత గురువారం మృతి చెందిన శాస్త్రవేత్త స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ పొగతాగడం వల్ల గుండె ప్రమాదం పెరుగు తుందన్నారు. పుట్టుకతో కూడా గుండె జబ్బులు వస్తున్నాయన్నారు. డయాబెటిస్ ఉన్నవారికి గుండెనొప్పి తెలియనందున ఆలస్యంగా గుర్తించడం వల్ల హార్ట్ ఫెయిల్యూర్ అవుతుందన్నారు. స్నానం చేసే సమయంలో ఆయాసం వస్తే పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. వంశపారంపర్యంగా గుండె జబ్బులున్నవారు ముందస్తు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు. ఊబకాయం, మానసిక వత్తిడి, కుటుంబ సమస్యల వల్ల గుండె సమస్యలు వస్తాయన్నారు. 7–8 గంటలు నిద్ర అవసరం అన్నారు. ప్రకృతి ఆస్వాదిస్తూ కనీసం రోజులో అరగంట నడవాలన్నారు. స్విమ్మింగ్, జాగింగ్, రన్నింగ్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు. సంగీతం వినడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. జిల్లా గౌరవసలహాదారు గోపినాథ్‌రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలంకి శ్రీరాములు, హేమంత్, జిల్లా సమత కన్వీనర్ దేవమణి, జెవివి నాయకులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, రాజేష్, ఉషారాణి, మాధవి, పెంచలయ్య, ఈశ్వరరెడ్డి, కృష్ణవేణి పాల్గొన్నారు.

నేడు మాంసాహార విక్రయాలు నిషేధం

జమ్మలమడుగు : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం జమ్మలమడుగు పట్టణంలో మాంసాహార విక్రయాలు జరపరాదని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో మటన్, చికెన్, చేపలు విక్రయించే దుకాణాలు, హోటళ్లు మూసేయాలన్నారు.

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మాంసాహార విక్రయాలు చేయకూడదని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మటన్, చికెన్, చేపలు విక్రయించే దుకాణాలు, నాన్‌వెజ్ హోటళు మూసేయాలన్నారు. ఎవరైనా విక్రయాలు జరిపితే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. **కొండాపురం :** సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలో మద్యం, మాంసం విక్రయాలు జరుపకూడదని కొండాపురం సిఐ వేణుగోపాల్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా మద్యం, మాంసం విక్రయాలు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని సిఐ తెలిపారు.

సీనియర్ న్యాయవాదికి సన్మానం

ప్రొద్దుటూరు: న్యాయవాద వృత్తిలో 45 వసంతాలు పూర్తి చేసుకున్న సీనియర్ న్యాయవాది ముడిమేల కొండారెడ్డిని స్థానిక జార్జిక్లబ్‌లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావుల రామమునిరెడ్డి మాట్లా డుతూ 1979 నుండి ఇప్పటిదాక కోర్టులో పేదలకు సహాయం చేసే బీదల కొండారెడ్డిగా పేరు సంపాదించారన్నారు. సన్మానగ్రహీత మాట్లా డుతూ సరైన సమయంలో సరైన న్యాయం అందక చాలామంది పేదలు ఇబ్బందులనెదుర్కొంటున్నారని, అలాంటి వారి పట్ల ప్రతి న్యాయవాది సానుకూల ధృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులు రఘునాథరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జయరామిరెడ్డి, న్యాయవాది సుమంత్‌కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రజలు శ్రద్ధ వహించాలి


బి.కొత్తకోట : పరిసరాలను శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలు శ్రద్ధ వహించాలని ఉప సర్పంచ్ తోట శివసాయి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సౌభాగ్యమ్మ ఆదేశాల మేరకు స్థానిక రంగనాయకులపేట అంగన్వాడీ కేంద్రం పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతి నిధులు స్థానికులు, పట్టణంలోని అంగన్వాడీ టీచర్లు, కిశోర బాలికలు అందరూ కలిసి అంగన్వాడీ కేంద్రము పరిసర ప్రాంతాలను శుభ్రపరచి చెట్లు నాటారు. ఈ సందర్భంగా గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, వైసిపి నాయకులు సిహెచ్ రమేష్ చేతుల మీదుగా మహిళలకు, బాలికలకు మాస్కులు, క్లాత్ ప్యాడ్స్ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి రత్తయ్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు రైల్వేకోడూరు సెక్టార్ సూపర్వైజర్లు ఎం.గుణవతి, ఏ.సుబ్బలక్ష్మి అంగన్వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇండియన్ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఇఒపిఆర్‌డి చలపతిరావు మండల వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం నిమ్మనపల్లి బస్టాండు, నిమ్మనపల్లి సచివాలయ పరిధిలో ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులతో కలసి పరిసరాలను శుభ్రం చేయించారు. ఒక గంటపాటు శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, రాజేష్, నాయకులు మల్లప్ప, రఫీ, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ, దిగువ బస్టాండ్ కట్ట మీద ప్రారంభించిన తహశీల్దార్ రఫీఅహ్మద్, పలమనేరు వైసిపి నియోజవర్గ పరిశీలకులు ఖలీల్‌అహ్మద్ కలిసి పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.ఆర్ మనోహర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు తమ ఇళ్లతోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవా లన్నారు.పరిసరాల పరిశుభ్రతలో భాగంగా తడి,పొడిచెత్త వేరు చేయుట తదితర అంశాలపై ప్రజలు అవగాహన పెంచుకో వాలన్నారు.నగర పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, నగరపంచాయతీ ఆర్ఐ శ్రీనివాసులు, నగర పంచాయతీ ఎఇ రాజేంద్ర, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, సందీప్, వెంకట్ రెడ్డి,కృష్ణారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, షేక్ ముజీరు, నగర పంచా యతీ సిబ్బంది షమీర్, తేజ, మోహన్, రాంబాబు పాల్గొన్నారు. **రామాపురం :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే భాద్యత ప్రతి ఒక్కరికీ ఉందని కుమ్మరపల్లి సర్పంచ్ ముక్కోటి భారతి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఆదివారం స్వచ్ఛతా హీ సేవా ఎక్ తారీక్–ఎక్ గంటా కార్యక్రమంలో భాగంగా కుమ్మరపల్లి సచివాలయం ఆవరణంలో చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రత లో కుమ్మరపల్లి పంచాయతీ ఆదర్శంగా నిలిచేలా సమిష్టి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, సచివాలయసిబ్బంది, ప్రజాప్రతి నిధులు గ్రామస్తులు పాల్గొన్నారు. **కలికిరి :** ఐటిబిపి 43వ బెటాలియన్, సిఆర్‌పిఎఫ్ సిఐఎటి–3 ఆధ్వర్యంలో కలికిరి పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఐటిబిపి 53వ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ రంజన్ కుమార్, సిఆర్‌పిఎఫ్ డిఐ జి.అనుపమ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్, ఎల్లమ్మగుడి, రైల్వేస్టేషన్ ప్రాంతాలలో పిచ్చి మొక్కలను పెరికేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పవన్ కుమార్, ఎంపిడిఒ గంగయ్య, ఆస్పత్రి సిబ్బంది, వాలంటీర్లు, ఐటిబిపి, సిఆర్‌పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు. **రాయచోటి :** స్వచ్ఛతాహీసేవా కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, చెన్నముక్కపల్లె జిల్లా పరిషత్ పాఠశాల, రాజంపేటలోని మన్నూరు, బోయినపల్లి సరస్వతీనగర్ ప్రాంతాలలో ఎస్‌బిఐ, రాయచోటి, రాజంపేట సిబ్బంది ఆధ్వర్యములో స్వచ్ఛత కార్యక్రమము నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలను చేశారు. కార్యక్రమములో స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శర్మ, చీఫ్ మేనేజర్ జగదీష్, ఎల్‌డిఎం వెంకటేశ్వరరెడ్డి, ఇతర ఎస్‌బిఐ బ్రాంచ్‌మేనేజర్లు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. వీరందరూ రాజంపేట, రాయచోటి పరిధిలో పలుచోట్ల ఉన్న వ్యర్థ పదార్థాలను శుభ్రం చేసి ప్రజలకు పరిసరాల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ, జన సురక్ష బీమా పథకముల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమములో జనరల్ మేనేజర్ డిఐసి నాగరాజు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లె సమీపంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలోస్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా కోమటి వాణి చెరువు, మదనపల్లెలో శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమం లో కళాశాల విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **పీలేరు:** స్థానిక కోటపల్లి జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో శ్రమదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పరిసరాల్లోని పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు తొలగించారు. జెసిబి పెట్టి క్రీడా మైదానాన్ని చదును చేసి చుట్టూ వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శివ శంకరయ్య అధ్యక్షతన, జాతీయ రహదారులు, జిఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమాన్ని తిరుపతి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుపతి పిఐయు, నాగేంద్రబాబు, టీమ్ లీడర్, జి.ఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ అదికారులు కె. రవికుమార్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, ఎల్.ఎన్ మాల్వియా, ఇంజినీర్, పి.ప్రవీణ్, సీనియర్ మేనేజర్ డి.పాండురంగారావు, సీనియర్ మేనేజర్ సేఫ్టీ ఫీచర్లు, పాఠశాల బోధన సిబ్బంది కె.జయచంద్రా రెడ్డి, కె.సుదర్శన్, ఎం.బాబునాయక్, ఎస్.నాగరాజరెడ్డి పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలో ఆదివారం స్వచ్ఛతహి స్వచ్ఛతా హీ సేవ కార్యక్ర మాలు నిర్వహించారు. పాఠశాలలో ఎంపిడిఒ సురేంద్రనాథ్ , ఎంఇఒ త్యాగ రాజులు నేషనల్ గ్రీన్‌హోమ్ పాఠశాలలను హరితాయుతంగా మార్చే ఉద్యమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో శ్రమదానంతో పాఠశాల ఆవరణను శుభ్రపరచి మొక్కలను నాటారు. రేణుమాకులపల్లెలో వాటర్‌షెడ్ చైర్మన్ ప్రకాశ్‌రెడ్డి, ఇంజినీర్ సురేష్‌ల ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా వాటర్ షెడ్‌లో ఏర్పాటు చేసిన ఫారం పాండ్స్ గట్లపై మొక్కలు నాటారు. ఉన్నత పాఠశాలలో శ్రమదానంతో శుభ్రపరచి మొక్కలను నాటారు. పిహెచ్‌సి ఆస్పత్రిలో డాక్టర్ వెంకటరామయ్య ఆధ్వ ర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ షాప్ నారా యణ రెడ్డి ఆధ్వర్యంలో ఆస్పత్రి ముందు శ్రమదాన కార్యక్రమంలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. **వాల్మీకిపురం:** మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన మనం ఆరోగ్యంగా జీవించవచ్చునని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి అన్నారు. స్థానిక పాఠశాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, స్వచ్ఛతా హి సేవాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, నాగసునీత, శోభారాణి, సుధారాణి, వసుంధర, రాధ, వేదవాణి, రేణుక, నాగేశ్వర రావు, నారాయణ, రవికుమార్, కోర్టు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **నందలూరు :** రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామ పంచా యతీలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వార్డు సభ్యులు, పంచా యతీ సిబ్బంది ఆర్‌అండ్‌బి డివైడర్‌లో గల పిచ్చి మొక్కలను తొలగించారు. ఆర్‌అండ్‌బి బంగ్లా నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఇఒఆర్‌డి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు పంచాయతీల వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు కలిసి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ మోడపోతుల సుభాషిని, ఎంపిటిసి శుభాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.


కలికిరి : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది


వాల్మీకిపురం పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేస్తున్న ఉపాధ్యాయులు